# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం
8.04.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకుడు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


# ఈ రోజుతో ఇరాన్ నాగరిత మట్టిలో కలువనుంది

## • 47 ఏళ్ల రాక్షస పాలన ముగియనుంది..!



పశ్చిమాసియా యుద్ధంలో తమకు కొరకు పడని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొ నాల్డ్ ట్రంప్ మరో సారి హెచ్చరించారు. మంగళవారం రాత్రితో ఇరాన్ నాగరికత మట్టిలో కలుస్తుందని, ఇక మళ్లీ కోలుకునే అవకాశమే లేదని ట్రుత్ పోస్ట్‌లో ఆయన స్పష్టం చేశారు. డెడ్‌లైన్ ముగియడానికి మరికొన్ని గంటలే ఉన్న వేళ ట్రంప్ చివరిసారిగా ఇరాన్‌కు మనసు మార్చుకునే అవకాశమిచ్చారు. రాత్రి 8 గంటల లోపు తలొగ్గితే సరి లేదంటే ఆ దేశ నాగరికత ఆనవాళ్లను తుడిచిపెట్టేస్తామని ఆయన హెచ్చరికలు చేశారు.తాత్కాలిక యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన ఇరాన్‌పై శతఘ్నులతో విరుచుకుపడుతున్నాయి. డెడ్‌లైన్‌కు ముగియడానికి ముందే ఖర్గ్ ద్వీపంలోని 50 సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులకు తెగబడ్డాయి. ఈ రోజు రాత్రి మరింత విధ్వంసం సృష్టిస్తామని, ఇరాన్ నాగరికతను నేలమట్టం చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.' ఈ రోజుతో ఇరాన్ నాగరికత మొత్తం చచ్చిపోనుంది. మళ్లీ ఆ నాగరికతను వెనక్కి తీసుకురాలేరు. అలా జరగాలని నేను అస్సలు కోరుకోను. ఇకపై అదే జరుగనుంది. మేము ఇప్పటికే ఇరాన్‌లో సంస్థాగత మార్పు తీసుకొచ్చాం. ఆ దేశంలో ఇప్పుడు భిన్నమైన, తెలివైన, అతివాదులు కాని ప్రజలు మాత్రమే ఉంటారు. ఏమో ఎవరికి తెలుసు.. ఈరోజు విప్లవాత్మకమైన, అద్భుతమైన సంఘటనలు ఆవిష్కృతం కానున్నాయి. ప్రపంచ చరిత్రలో ఈరోజు రాత్రి చాలా కీలకమైనది. ఇరాన్‌లో 47 ఏళ్ల రాక్షస పాలన, అవినీతి ఎట్టకేలకు ఈరోజుతో అంతం కానున్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు.యుద్ధం ఆరంభం నుంచి వెనక్కి తగ్గని ఇరాన్ ట్రంప్ హెచ్చరికలకు అదరలేదు. తాము అమెరికా నాగరికతను సర్వనాశనం చేస్తామని టెహ్రాన్ బదులిచ్చింది. 'ఇరాన్ నాగరికత ఈరోజు చచ్చిపోతుందని ట్రంప్ అంటున్నారు. అయితే.. అతి పురాతనమైన ఇరాన్ నాగరికత నుంచి మీకు, మీ మద్దతుదారులకు మరచిపోలేనటువంటి ఎదురుదెబ్బ తగులుతుంది. ఇది తథ్యం' అంటూ దక్షిణాఫ్రికాలోని ఇరాన్ దౌత్యకార్యాలయం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## యుద్ధంవల్ల పశ్చిమాసియాకు 10 వేల విమాన సర్వీసులు రద్దు




### కేంద్రం వెల్లడి

యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు మొదలైన ప్పటి నుంచి భారత విమానయాన సంస్థలు పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తూ వస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం భారత్ నుంచి పశ్చిమాసియాకు మొత్తం 10 వేల విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది.యుద్ధానికి ముందు భారత్ నుంచి పశ్చిమాసియాకు రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడిచేవి. ఘర్షణల కారణంగా ఆ సంఖ్య ఇప్పుడు 80-90కి పడిపోయిందని పౌరవిమానయాన శాఖ తెలిపింది. ఇదిలావుంటే సుదూర విమాన ప్రయాణాలకు సంబంధించి పైలట్ల 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్' ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకే డీజీసీఏ ఈ నిర్ణయం తీసుకుందని ఏవియేషన్ మినిస్ట్రీ వెల్లడించింది.

## తెలంగాణలో తీవ్ర నీటి సంక్షోభం

### • డెడ్ స్టోరేజ్ దిశగా తెలంగాణ జలాశయాలు



ప్రభుత్వం ముందు చూపుకొరవడంతో తెలంగాణలోని జలాశయాలు డెడ్ స్టోరేజ్‌గా మారుతునన్నాయి. యాసంగి సీజన్ చివరి దశలో ఉన్నందున రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు సకాలంలో పడకపోతే తాగు, సాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నీరు తరలించుకుపోతున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ పర్యాటకం శ్రీశైలం ప్రాజెక్టులో 215.81 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 43.75 టీఎంసీలు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 312.05 టీఎంసీల సామర్థ్యానికి కేవలం 176.06 టీఎంసీలు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 80.50 టీఎంసీల సామర్థ్యానికి కేవలం 28.85 టీఎంసీలు, నిజాంసాగర్లో 17.80 టీఎంసీల సామర్థ్యానికి 9.54 టీఎంసీలు, సింగూర్లో 29.91 టీఎంసీల సామర్థ్యానికి 7.46 టీఎంసీలు, జూరాల ప్రాజెక్టులో 9.66 టీఎంసీల సామర్థ్యానికి కేవ లం 4.71 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉండడం ఆందో ళన కలిగించే విషయమని నిపుణులు చెబుతున్నారు. ఇదే తరహాలో కొనసాగితే రాష్ట్రంలో సాగు, తాగు నీటికి తీవ్ర సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## మూడు నెలల రేషన్ పంపిణీ

### * క్యూలైన్‌లో గంటల తరబడి తిప్పలు



ప్రభుత్వం ఏప్రిల్ నెలలో మూడు నెలలకు సరిపడా రే షన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం తీసుకునేందుకు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం సరిపడా రేషన్ సరఫరా చేయడంలో విఫలమవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా ప్రాంతాల్లో రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో లేవని షాపులను మూసివేశారు. తెరిచి ఉన్న షాపులకు వెళ్లి వినియోగదారులు ఆరా తీయగా.. డీలర్లు స్టాకు రావడం లేదని సమాధానం ఇచ్చి తిప్పి పంపిస్తున్నారు. చాలా చోట్ల భారీ క్యూలైన్ లో గంటల తరబడి రేషన్ బియ్యం తీసుకోవడానికి క్యూలో నిలబడ్డారు. బయోమెట్రిక్ సర్వర్ సరిగ్గా రావడం లేదని.. అందువల్ల చాలా సమయం పడుతుందని రేషన్ షాప్ వద్ద ఉన్న వినియోగదారులు తెలియజేశారు.సికింద్రాబాద్, వారాసిగూడ సీతాఫల్ మండి, ఇందిరానగర్, కంటోన్మెంట్, రసూల్ పుర పోలీస్ లైన్, గన్ బజార్ తదితర ప్రాంతాలలో రేషన్ షాపుల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

**పక్కదారి పట్టించే వారిపై**
**కఠిన చర్యలు తీసుకుంటాం**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి**
**గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ**



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తనిఖీ చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి.. రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు సంరక్షించాలని సూచించారు.అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ.ఆన్ లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తులను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేసిన తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన రైతులకు కోడెల పంపిణీ నిరంతరం చేస్తామని తెలిపారు. కోడెలు, వెబ్ సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. వాటిని ఎల్లప్పుడూ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. గోశాలలో కోడెల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, గడ్డి, నీరు, అందిస్తున్నామని, దాదాపు 8 కూలర్లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. అలాగే జిల్లా పశు వైద్యాధికారి, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధా బాయి, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కోడి వ్యర్థాలు



**ప్రజలకు ఇబ్బందులు**

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి--మహాదేవపూర్ జాతీయ రహదారి 353 చిన్నవాగు సమీపంలో చికెన్ సెంటర్ యాజమాన్యం కోడి వ్యర్థాలను రోడ్డు పక్కన పడవేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ వ్యర్థాల నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పాటు విషవాయువులు వ్యాపించడంతో వాహనదారులు, రైడర్లు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ప్రయాణించే వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...రైతుల దృష్ట్యా మొక్కజొన్నల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కష్టపడి పండించిన రైతుల మొక్కజొన్నలు దళారుల పాలు కాకుండా ప్రభుత్వంతో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ లు, గ్రామ పంచాయతీ సర్పంచ్ గండి నారాయణ, వార్డు సభ్యులు, రాజకీయ పక్ష నాయకులు, కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసుకోవాలి

**టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల**
**రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



వాస్తవం : వేములవాడ

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరు రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చిన ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.



# రైతు పొలం బాట

వాస్తవం : సిరిసిల్ల

విద్యుత్ అధికారుల రైతు పొలం బాట కార్యక్రమంతో రైతులకు చేరువ-- రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.విద్యుత్ అధికారులు నేరుగా రైతుల పంట పొలాలకు వెళ్లి వారితో మమేకమై వారి విద్యుత్ సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే రైతు పొలం బాట కార్యక్రమమని విద్యుత్ సూపరింటెండెంట్ బి బిక్షపతి పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్లలోని వివిధ ప్రాంతాలలో మంగళవారం రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్తు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి సిరిసిల్ల టౌన్ 2 సెక్షన్ లోని సిబ్బంది తో కలసి పెద్దూరు గ్రామంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారికి విద్యుత్ పట్ల అవగాహన కల్పించి జాగ్రత్తలు వివరించారు. రైతు , గృహ, వ్యాపారవేత్తలకు పరిశ్రమలకు కొత్త సర్వీసుల మంజూరు కొరకు అవినీతిరహిత పారదర్శకంగా ఏకీకృత సర్వీస్ లైన్ చార్జీల విధానాన్ని తీసుకు వచ్చామని తెలిపారు.రైతులకు మరింత లాభం చేకూరేల ఉదాహరణకి ఒకరైతుకు ఒక కిలోవాట్‌కు కేవలం రూ. 1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కొత్త సర్వీసుల ధరఖాస్తు కొరకు మీ సమీపంలోని మీ-సేవలో కాని, టీజీఎన్ ఫి డీసియల్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోగలరని కోరారు.విద్యుత్ సేవలు ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో --- ప్రజలకు సులువైన పద్ధతి :కొత్త విద్యుత్ కనెక్షన్




మంజూరు, వినియోగదారుల పేరు మార్పు, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటి సేవలను ఇప్పటి నుంచి ఏ మీ- సేవ కేంద్రంలో అయినా సునాయాసంగా పొందవచ్చని తెలిపారు.పవర్ లూమ్స్ యజమానులు కొత్త కనెక్షన్లు పొందవచ్చు అని తెలిపారు.వేములవాడ చందుర్తి సెక్షన్‌లో, గంభీరావు పేట మండలం మల్లారెడ్డి పేట గ్రామంలో, బోయినపల్లి గ్రామంలో , వేములవాడ పట్టణంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడతూ... వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏ సమస్య ఉన్నా వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం తమ ప్రధాన కర్తవ్యమని, ఆ దిశగా ఎన్ పి డీసీఎల్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# బయ్యారం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామంలో సీఆర్ఆర్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ ఇనుగాల లింగయ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు పనులు పూర్తయ్యే సరికి గ్రామంలో రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాబు గౌడ్, వార్డు సభ్యులు సాగే మహేష్, గుంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ సిఆర్పీఎఫ్ డీఎస్పీ ఖుత్బొద్దీన్ మృతి సమాజానికి తీరని లోటు

**గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**కుకునూరుపల్లిలో ఖుత్బొద్దీన్‌కు ఘన నివాళులు**

**దేశ సేవలు చిరస్మరణీయం**

**కుటుంబానికి పరామర్శ, ప్రగాఢ సానుభూతి**

**తెలంగాణ బిల్లు తరలింపులో కీలక పాత్ర**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

దేశ భద్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన, సిఆర్పీఎఫ్ డీఎస్పీగా విశిష్ట సేవలందించిన మహమ్మద్ ఖుత్బొద్దీన్ మృతి అత్యంత విషాదకరం. ఆయన వంటి సేవాభావం కలిగిన అధికారులు అరుదు. సమాజానికి ఇది తీరని లోటు అని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి గ్రామంలో ఖుత్బొద్దీన్ పార్థివ దేహం వద్ద విషాద వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి అక్కడికి చేరుకుని పుష్ప గుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించగా, సిఆర్పీఎఫ్ అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వంటేరు





ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఖుత్బొద్దీన్ సిఆర్పీఎఫ్‌లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ దేశ భద్రతలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో పార్లమెంటులో ఆమోదం పొందిన తెలంగాణ బిల్లును ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రానికి తీసుకు వచ్చే బాధ్యతను స్పెషల్ ఆఫీసర్‌గా సమర్థవంతంగా నిర్వ ర్తించారని గుర్తు చేశారు. తెలంగాణ సచివాలయానికి ఆ బిల్లును భద్రంగా తీసుకువచ్చిన అధికారి ఆయనే అని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి కేసీఆర్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి గౌరవ సత్కారం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యుల నుపరామర్శించి ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, సి ఆర్పీఎఫ్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు అహ్మద్, సం పత్ తదితరులు హాజరై నివాళులర్పించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సభకు ఏర్పాట్లు

**అంబేద్కర్ ఉత్సవ, కమిటీ ఏర్పాటు**

**ఆరోజు ఏర్పాట్లు భారీ ర్యాలీ**

**సాంస్కృతిక కార్యక్రమాలు**

వాస్తవం : చర్ల

చర్ల మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీన జరిగే భారత రాజ్యాంగ నిర్మాత భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నిర్ణయించింది.ఈ నెల 14న జరిగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి (135వ జయంతి) వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులతో పాటు మండల వ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి.దీనిలో భాగంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు సమన్వయకర్త కొంగూరు.రమణారావు,



కమిటీ గౌరవ అధ్యక్షులు దొడ్డ ప్రభుదాస్,కొంగూరు.నరసింహారావు, అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తడికల లాలయ్య, కార్యదర్శి మచ్చ రామారావు తెలిపారు.ఈమెరకు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఏకాగ్రేవంక ఎన్నుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తోటమల్ల రమణమూర్తి కార్యదర్శిగా బందెల చంటి ఉపాధ్యక్షులుగా ఎడెల్లి గణపతి, మచ్చ రాజా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాళ్ళ కృష్ణ ముసలి సతీష్ కోశాధికారులుగా మచ్చ వీరభద్రం, మోత్కూరి ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులుగా కనుకు భద్రం, నల్లగట్ల నరసింహామూర్తి, తోటమల్ల వరప్రసాద్, అలవాల కృష్ణ,తోటమల్ల విజయ రావు, చెన్నం రామ్మూర్తి,గుడ్డేటి నాగరాజు,బిస్వాన్ గోపాల్, తడికల నరేష్, పాముల సాంబశివరావు, కారంపూడి సాల్మన్ రాజ్, రుంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, మేడాబత్తిని గోవర్ధన్, నిట్ట అబ్బులు, తడికల బుల్లబ్బాయి, నల్లగట్ల ప్రేమ్ సాగర్, రావులపల్లి చంటి, చింతల భాస్కర్లను ఎన్నుకున్నట్లు. ఈనెల 14 మంగళవారం జరగబోవు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఆరోజు కార్యక్రమాలు పూలమాలలు వేయడం, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరియు ప్రత్యేక సభలతో పాటు, అంబేద్కర్ విగ్రహాల ఫ్లెక్సీల ఏర్పాట్లు చేస్తున్నారు.జయంతి వేడుక అనంతరం భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

రక్తదానం మహాదానం
రక్తదాన శిబిరంలో 32 యూనిట్ల సేకరణ
రక్తదాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ
ఆర్ఎంవో డాక్టర్ రాము, డాక్టర్ కుమార్ స్వామి




వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రక్తదానం మహాదానం అన్ని దానాల కంటే ప్రాణదానం మిన్న అని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ రాము తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అని అలాంటి పరిస్థితులను నివారించడానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవో డాక్టర్ రాము శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవో డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాల సమయంలో రక్తం అత్యవసరమవుతుందని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని స్పష్టం చేశారు. కేవలం దానం ద్వారానే సేకరించగలమని, రక్తదానం సురక్షితమై ఆరోగ్యకరమైనదని అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమార్ స్వామి మాట్లాడుతూ ప్రజల్లో రక్తదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ప్రాణదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ తరపున రక్తదాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో 2 డాక్టర్ ప్రణీత, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ భవాని, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుమన్, హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ దేవేందర్, నర్సింగ్ ఆఫీసర్లు బాలకిషన్, శ్రీనివాస్, నవీన్, ల్యాబ్ టెక్నీషియన్లు రాజు, కరుణాకర్, గౌతమ్, మహేందర్, నజీర్ అహ్మద్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఆరోగ్యమిత్ర సురేందర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, అపర్ణ హస్తం ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు దొంతుల సత్యనారాయణ, దూబకుంట లచ్చాలు, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, ఇతర పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆందోళన



వాస్తవం : అందోల్

కెసిఆర్ ప్రభుత్వం మాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తే వాటి పట్ల ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అందోల్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మాకు ఇక్కడమౌలిక సదుపాయాలు కల్పించాలని జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. డబుల్ బెడ్ రూమ్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని , సిసి రోడ్లు అసలే లేవని, దోమలు స్వైరా విహారం చేస్తూ మనసులరోగాలతో ఆడుకుంటున్నాయని, ఫలితంగా ప్రాణాపాయకుడా జరిగిందని వీటన్నిటి రూపుమాపాలని కొత్త పాలకవర్గం దృష్టి సారించి మాకు న్యాయం చేయాలని అందోల్ జోగిపేట జాతీయ రహదారి పై వారు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేస్తూ ఈ మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరైన పనుల లో జాప్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. కొత్త మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి కల్పించుకొని మా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. గంటపాటు జరిగిన రెస్టారోకోలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు పోలీసులు నచ్చచెప్పి వారిని శాంతింప చేశారు.

# అచేతనస్థితిలో నరక యాతన

పక్షవాతంతో దీనస్థితి
ఎవరైనా దయతలిస్తేనే బుక్కెడు బువ్వ
ఒంటరి గువ్వగా మారిన వైనం
లేచి నిలబడలేని వైకల్యం





వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బోదాసు ఎల్లయ్య (52) పరిస్థితి పలువురిని కంటతడి పెట్టిస్తుంది. వడ్డెర కాలనీకి చెందిన ఎల్లయ్యను చూసిన ప్రతి ఒక్కరు చలించి పోతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యాడు. తన భార్యదేవవ్వ చనిపోవడంతో పట్టించుకునే వారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రోడ్డు పక్కన వేసుకున్న చిన్న గుడిసెలోనే కాలం వెల్లదీ స్తున్నాడు. ఎవరైనా దయతలిచి బుక్కెడు బువ్వవేస్తే ఆరోజు గడుస్తుంది. లేదంటే ఆరోజు పస్తులే.. కొడుకు ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టగా.. తనను చూసుకునే వారే లేకుండా పోయారని కన్నీటి పర్యంతమవుతున్నాడు. ప్రభుత్వ అధికారులు స్పందించి తనకు వైద్య సహాయం, పెన్షన్ చేయిస్తే మందుల ఖర్చులకు ఆసరా అవుతుందని వెల్లడిస్తున్నాడు.

# అదృశ్యం కేసు నమోదు



వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన సాయమ్మ (75) నాలుగు రోజుల నుండి కనిపించుటలేదని కుటుంబ సభ్యులు మంగళవారం రోజు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ పాల్ తెలిపారు. సాయమ్మ ఇంటి నుండి వెళ్లేటప్పుడు రెడ్ కలర్ బ్లౌజ్, ఆరెంజ్ కలర్ సారీ ధరించి ఉన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో వెంటనే ముప్కాల్ పోలీస్ స్టేషన్ ఈ కింది ఫోన్ నంబర్ 871265 9762 కు సమాచారం అందించాలని కోరారు.

# ఈ తహసిల్దార్ మాకొద్దు, కలెక్టర్ సారూ

గ్రావెల్, ఇసుక మాఫియాను అరికట్టలేని
తాసిల్దార్ను వెంటనే బదిలీసెయ్యండి
గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు
పాయం డిమాండ్

వాస్తవం : చర్ల

మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న శ్రీనివాసరావును వెంటనే బదిలీ చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , 'ఈ తహసీల్దార్ మాకొద్దు' అంటూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి, అక్రమార్కులకు అండగా నిలుస్తూ,సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా స్పందించకపోవడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. చర్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావును తక్షణమే అక్కడి నుండి బదిలీ చేయాలని మొన్న జరిగిన తాసిల్దారుల బదిలీల్లో చర్ల తాసిల్దార్ ను కూడా జిల్లా కలెక్టర్ గారు బదిలీ చేసి ఉంటే బాగుండేదని ప్రజలు అనుకున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రాంతమైన చర్లలో అనేక అక్రమాలు గ్రావెల్ మట్టి ఇసుక అ లాగే ఎల్ టి ఆర్ 1/70 చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వ భూము లలో అక్రమాలు జరుగుతున్నా యని మండల మేజిస్ట్రేట్ కు ఆదివాసి సంఘాలు ఫిర్యాదు చేస్తే ఒకటి వినండి అనే పదం తో మొదలు పెట్టి ఇచ్చిన ఫిర్యాదులు నెలలు గడుస్తున్న అవి ఏమాత్రం పరిష్కారం కావడం లేదని తాసిల్దార్ కళ్ళముందే షెడ్యూల్ చట్ట ఉల్లంఘన జరుగుతా ఉంటే నిమ్మకు నీరెత్తిన ట్లుగా ఉంటూ ప్రజలకు గాని ప్రజా సంఘాలకు ఏమాత్రం జవాబుదారితనం లేనందున తక్షణమే బదిలీ చేసి పనిచేసే తాసిల్దార్ ను నియమించాలని గతంలో పనిచేసిన తాసిల్దార్ వీరెల్లి నాగేశ్వరరావు రిటైర్డ్ వారు పనిచేసిన కాలంలో ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా ఇలా అనేక జీరో దందా కార్య క్రమాలపై ఉక్కు పాదం మోపారని ప్రస్తుత తాసిల్దార్ కాలం లో రాత్రి పగలు తేడా లేకుండా అనేక అక్రమాలు లారీలు ట్రాక్టర్లు తో జరుగుతున్నాయని ఒకవేళ ఫిర్యాదు చేస్తే ఫిర్యా దు ఏ మాత్రం పట్టించుకోకుండా అసలు ఏజెన్సీ ప్రాంతామే కాదనే భ్రమలో ఉన్నారని అలాంటి అధికారి ఈ ప్రాంతంలో విధులు నిర్వహించవలసిన అవసరం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ కూడా షెడ్యూల్ ప్రాంతంలో పనిచేస్తున్న తాసిల్దారుల కు చట్టాల అమలు కు దిశ నిర్దేశించడం చాలా అవసరమని ఏజెన్సీలో గిరిజన చట్టాలు మొత్తం రెవిన్యూ పంచాయతీ సెక్రె టరీల కను సన్నల్లోనే నిర్వీర్యం అవుతున్నాయని మంగళవారం నాడు ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూ ల్ ఏరియా అని రికార్డుల్లో మాత్రమే తప్ప ఐఏఎస్ ఆఫీసర్ నుండి తాసిల్దారు వరకు ఏమాత్రం గిరిజన చట్టాలను పరిగ ణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు.



# ఘనంగా ఎల్లమ్మ ఆలయ రెండో వార్షికోత్సవం

### భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన గిరిజన మహిళలు

వాస్తవం : మరిపెడ



మండలం లోని మూలమర్రితండ గ్రామ పంచాయతీ పరిధి లోని మంచాతండలో ఎల్లమ్మ ఆలయ రెండోవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవా ల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వ హించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.ఈసందర్భం గా గిరిజన మహిళలు పురవీధుల గుండా బోనాలతో ఆల యానికి చేరుకుని, అక్కడ అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి గిరిజన ప్రజలతో కలిసి స ర్పంచ్ భూక్య జానకిరాములు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఎ ల్లమ్మ తల్లి కృపతో ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వ హిస్తున్నామన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆధ్యాత్మిక వాతా వరణం నెలకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య జాన కిరాములు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు భూక్య వెం కన్న, భక్తులు పాల్గొన్నారు.

# పిడమర్తి బాబురావుకు దళిత రత్న పురస్కారం



వాస్తవం : కోదాడ

కోదాడ పట్టణానికి చెందిన పిడమర్తి బాబురావు దళితరత్న పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో ఎంఆర్పిఎస్ నాయకులు పిడమర్తి బాబురావు మా దిగకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృ త్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమి టీ చైర్మన్ సుదర్శన్ మాదిగ చేతుల మీదుగా ఆయన ఈ ద ళిత రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధ న కోసం మేడి పాపన్న, చింతాబాబు మాదిగల ఆధ్వర్యంలో సాగిన మలిదశ ఉద్యమంలో బాబురావు చేసిన సేవలకు గు ర్తింపుగా ఈ అవార్డు దక్కింది. కాగా తనకు ఈ పురస్కారం లభించేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాల్తేటి లక్ష్మణ్ మాదిగ,బచ్చలకూరి నాగరాజు మాదిగలతో పాటు రాష్ట్ర,జిల్లా , కోదాడ ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరనగర్ కాలనీకి సబ్ రేషన్ షాపు మంజూరు

వాస్తవం : కొడిమ్యాల



ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కొడిమ్యాల మండల కేం ద్రంలోని ఇందిరనగర్ కాలనీలో రేషన్ షాపు సబ్ సెంటర్ ను మంగళవారం కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి చే తుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడు తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఎన్నికలలో ఇచ్చిన హామీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని ఇందిరనగర్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని రేషన్ షాపు సబ్ సెంట ర్ ద్వారా ఇక్కడ 100 మంది లబ్ధిదారులకు ఎంతో మేలు జ రుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ మల్యాల మార్కెట్ కమిటీ ఉ పాధ్యక్షులు కొండూరి రాజేష్, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి వినోద్ రెడ్డి వార్డు సభ్యు లు రాపర్తి నర్సింగరావు, పర్లపల్లి అఖిల్, చిలువేరీ శ్రీనివాస్, దుబ్బాక రాధ,మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్,నాయకులు లింగాల అజయ్,నరేందర్,సురుగు శంకర్,కొత్తూరీ సతీష్, రా జేందర్,రంజిత్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

# నేరడి గుంటలో 64 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వాస్తవం : ఆందోల్

అందోల్ మండలం నేరడుగుంట గ్రామానికి చెందిన 64 మ ంది లబ్ధిదారులకు 85, 25000 రూపాయల చెక్కులను పం పి మీచేసినట్టు అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల రాజిరెడ్డి, హ్యూమన్ రైట్స్ ఆఫ్ ప్రొటెక్షన్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దెల గాల్రెడ్డి, డివిఎం సి నెంబర్ బహుజన ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు శంకరయ్య, వార్డ్ మెంబర్లు సంగమేశ్వర్, ఆశయ్య, ఉమె న్ రైట్స్ మెంబర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి

వాస్తవం: వేములవాడ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల సదస్సు ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే సదస్సును విజయవంతం చేయా లని ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్ర ధాన కార్యాలయం వేములవాడలో మంగళవారం ప్రత్యేక స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మా ట్లాడుతూ... ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీ మ శ్రీనివాసరావు అధ్యక్షతన హైదరాబాద్ లోని తార్నాక మ ర్రికృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈనెల 18 న రాష్ట్ర సదస్సు నిర్వహించబడునని, భోజన కార్యక్రమం అనంతరం మ ధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలోని ఉద్యమ కారులు కళాకారు లు కవులు, సాహితీవేత్తలు, గాయకులు, రచయితలు, మహిళ ఉద్యమ కళాకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళా కారుల విభాగం తెలంగాణ కో–ఆర్డినేటర్ బొడ్డు రాములు, దక్షిణ తె లంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

వాస్తవం : మంచిర్యాల



ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లాలోని కన్నె పల్లి మండలం జన్కాపూర్, టేకులపల్లి గ్రామపంచాయతీ లను ఆయన సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలని తెలిపారు.అంతర్గత రహదారులు, ము రుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాల ని, పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని అధికారుల కు సూచించారు.అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యా లు, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మా ట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాల వి వరాలను తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇం డ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల ని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకోవాల ని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శులు పారిపెల్లి శ్వేత, రమణ, ఉప సర్పంచ్‌లు కోట ఇంద్రమో హన్, పోలగాని దేవక్క, ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# త్రీడి ఆర్టిస్ట్‌కి అంతర్జాతీయ అవార్డ్



## శ్రీలంక ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ప్రధానం శ్రీలంకలో త్రీడి ఆర్ట్ ని పరిచయం చేసే దిశగా చర్చలు

వాస్తవం : రామగిరి

ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్,జేఎన్టీయూ మంథని కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కి అరుదైన గౌరవం దక్కింది.శ్రీలంక వేదికగా ఎనిఎల్ప్ గ్రూప్స్ బెంగళూరు వారు నిర్వహించే అంతర్జాతీయ అవార్డ్స్,గ్లోబల్ ఐకాన్ అవార్డ్ కి కృష్ణని ఎంపిక చేశారు.మే 8 న శ్రీలంకలో శ్రీలంక ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ అవార్డ్ ను ప్రధానం చేయనున్నారు.ఈ సందర్భంగా శ్రీలంకలో త్రీడి ఆర్ట్ ని పరిచయం చేసే దిశగా చర్చలు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు.తెలంగాణ గౌరవాన్ని, దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల్లో చాటుతున్న కృష్ణ ను ప్రభుత్వ సలహాదారు కే కేశవ రావు తన నివాసంలో ప్రశంసించారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్, డా.నరేంద్ర కుమార్ తన ఆఫీసులో కృష్ణను ఘనంగా సన్మానించి,కృష్ణ చేసే పని అద్భుతమని, ఇలాంటి త్రీడి చిత్రాలను తను ఎప్పుడూ చూడలేదని ప్రశంసించారు.ఈ సందర్భంగా కృష్ణ యూనివర్సిటీ పెద్దలకు,తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా రాయపోల్

వాస్తవం : దౌల్తాబాద్

ప్రపంచ ఆరోగ్య దినాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్ర స్థాయి పురస్కారాలలో భాగంగా సిద్ధిపేట జిల్లా రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు సిద్దిపేట జిల్లాకు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ రాష్ట్రస్థాయి అత్యుత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతులమీదుగా డాక్టర్ మహారాజ్ కు ఈ పురస్కారాన్ని మంగళవారం స్వీకరించారు. డాక్టర్ మహారాజ్ రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ మహారాజు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ పురస్కారం కేవలం నా ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాదని ఆస్పత్రిలో పనిచేసే నర్సింగ్ ఆఫీసర్స్ , ాాచీ




వీం ఇలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు సమిష్టి కృషి వల్లే ఈ పురస్కారం లభించింది అన్నారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో మరింత కష్టపడి పని చేస్తానని రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్, గజ్వేల్ డిప్యూటీ వైద్యాధికారి ఎం శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ అశ్లేష లింగారెడ్డిపల్లి సబ్ సెంటర్ మీాన్ా ప్రియాంక,ాాచీవీ ప్రేమ పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి కృషి

వాస్తవం : దౌల్తాబాద్

ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడమే లక్ష్యమని సర్పంచ్ అనురాధ రమేష్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు కాలనీలలో దెబ్బతిన్న పైప్‌లైన్లను మరమ్మతు చేయించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో నూతన పైప్‌లైన్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దెబ్బతిన్న పైప్‌లైన్ల కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో వాటిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టామన్నారు. అవసరమైన చోట్ల కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి కాలనీకి తగినంత తాగునీరు అం



దేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటి వరకు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల్లో ప్రస్తుతం సరఫరా మెరుగుపడిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మన్నాల రాహుల్, స్థానిక పోలీస్ స్టేషన్లో డ్రైవర్ మన్నాల రవీందర్ కుటుంబాన్ని మంగళవారం స్థానిక నాయకులు పరమర్శించారు.వీరి తండ్రి మన్నాల సాయిలు ఇటీవల మృతి చెందాడు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పీవీరావు,కొవ్వూరి సురేష్,భోగే.సతీష్,సందేవేన కుమార్,పబ్బ మొగిలి,ముడుసు నరసయ్య,భద్రపు కృష్ణమూర్తి,ఓరెమ్ అనిల్, బెజ్జాల రాజేందర్,కండె భూమేష్,బెజ్జాల ఓం ప్రకాష్,మన్నాల సతీష్,కండె రాజేందర్,బంద్ర శంకరయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మందమర్రి

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మందమర్రిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శుభ్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.అనంతరం తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల




ను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి విధులకు గైర్హాజరైన ఆరుగురు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభు



త్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. మాతా శిశు సంరక్షణ, టీకాలు, డయాబెటిస్, బీపీ, క్యాన్సర్ వంటి వ్యాధుల గుర్తింపు మరియు చికిత్సపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా సామూహిక సీమంతాలు

### కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ ఆధ్వర్యంలో వేడుక
### గర్భిణీల ఆరోగ్యంపై అవగాహన
### అక్షరాభ్యాసం, అన్నప్రాసనతో చిన్నారులకు శుభారంభం
### సాంప్రదాయ వైభవం మధ్య మహిళలు, పిల్లల భారీ హాజరు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గర్భిణీల ఆరోగ్యం, పుట్టబోయే శిశువుల భవిష్యత్తు రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ తెలిపారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ 8వ వార్డులోని 1వ, 2వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ రమేష్ను అంగన్వాడీ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతిరోజూ పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, తాజా పండ్లు తీసుకోవాలని, రాగులు, జొన్నలు వంటి చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. ఐరన్, కాల్షియం మాత్రలను క్రమం తప్పకుండా తీసుకోవడం, సమయానుకూలంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఇందులో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యారంభానికి అక్షరాభ్యాసం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రారంభానికి అన్నప్రాసన ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. గర్భిణీలు గర్భధారణ సమయంలో సరైన ఆహారం, విశ్రాంతి తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి గర్భిణీ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ మరోసారి గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గర్భిణీలలో అవగాహన పెరుగుతుందని, ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో ఇవి ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, లక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశలు లక్ష్మి, కృష్ణవేణి, ఆయమ్మ వెంకటలక్ష్మి, పెద్ద సంఖ్యలో గర్భిణీలు, తల్లులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, మహిళలు తమ సంతోషాన్ని పంచుకుంటూ, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల తమకు చాలా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

# గ్రామ కంఠం భూములకు రక్షణ కరువు



వాస్తవం : మాడుగుల

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ ఇర్విన్ లో గ్రామకంఠ భూములకు రక్షణ కరువైపోతుంది గ్రామకంఠ భూములు ఎక్కడ కనిపించిన కబ్జా చేస్తున్నారు గ్రామ కంట భూములను కాపాడే నాథుడే లేడని గ్రామ ప్రజలు ఆపోతున్నారు పంచాయితీ కార్యదర్శులు అంతా తానై వ్యవహరిస్తూ గ్రామ కంట భూములు గ్రామపంచాయతీ రికార్డులు నమోదు చేస్తున్నారని చాలా రోజుల నుంచి విమర్శలు వస్తున్నాయి గతంలో పనిచేసిన కార్యదర్శులు కూడా విచ్చలవిడిగా గ్రామకంఠ భూములను ఆన్లైన్లో నమోదు చేశారని అట్టి రికార్డులను అడిగే నాథుడే లేదని రీసెంట్ గా బ్రాహ్మణపల్లి వెళ్లే రోడ్డు పక్కన మిషన్ భగీరథ ట్యాంక్ దగ్గర కొందరు వ్యక్తులు మట్టిని పోసి చదును చేసుకొని గ్రామపంచాయతీ రికార్డులో నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామకంఠ భూములను కాపాడవలసిన అవసరం ఉందని సంబంధిత అధికారులు దీనిపై చర్య తీసుకుని గ్రామకంఠ భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని ప్రజలు వాపోతున్నారు.

# లంచం తీసుకోవడం మా హక్కు



వాస్తవం : రాజేంద్రనగర్

లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరం అవినీతి కిందికి వస్తుంది అయినా కొంతమంది అధికారులు హక్కుగా భావించి లంచాలకు అలవాటు పడి చివరికి ఏసీబీకి చిక్కుతున్నారు. ప్రతినిత్యం ప్రభుత్వ కార్యాలయాలలో లంచాల బాగోతాలు బయటపడుతున్నాయి. మంగళవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏసీబీ అధి కారులు దాడులు నిర్వహించారు. ఒక విత్తన కంపెనీ నుండి లంచం తీసుకుంటుండగా అసోసియేట్ డీన్ గోవర్ధన్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక విత్తన కంపెనీకి చెందిన పనుల కోసం లక్ష రూపాయలను ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు.రాజేంద్రనగర్‌లోని కార్యాలయంతో పాటు ఎల్బీనగర్ లోని గోవర్ధన్ ఇంట్లో కూడా ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం డాక్టర్ మరియు సిబ్బందికి సన్మానం



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా ప్రెస్ తరపున డాక్టర్లు మరియు సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. డాక్టర్ ప్రత్యూష మరియు మౌనిక మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం సంపద కంటే ఆరోగ్యమే మిన్న ఆరోగ్యమంటే కేవలం వ్యాధి లేకపోవడమే కాదు ఇది సంపూర్ణ శరీరక మానసిక సామాజిక శ్రేయస్సును చూపింది ఆరోగ్యంవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యం అందుకే ప్రపంచ దేశాలు ఆరోగ్యానికి అంత ప్రాధాన్యం ఇస్తాయి ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచాలని లక్ష్యంతో ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గా నిర్వహిస్తారు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ స్థాయి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం పై ప్రజలు సంస్థలు ప్రభుత్వాలకు తెలియజేయడం. ప్రజలను మంచి ఆహారం అలవాట్లు మరియు పరిశుభ్రత పాటించేలా చైతన్యపరచడం ఈరోజు ముఖ్య ఉద్దేశం, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు ప్రజా ప్రెస్ అధ్యక్షుడు ముక్కెర మహేందర్,ఉప అధ్యక్షుడు బిర్కుల రమేష్, అలుగుల శ్రీనివాస్ , చెవ్వ రాజేందర్, తేలు రాజేశ్వర్, బ్రహ్మందండి సంతోష్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య అవగాహన

### శుభ్రంపరిశుభ్రత, పదార్థాల భద్రత





వాస్తవం : చందుర్తి

చందర్తి మండల కేంద్రంలోని పిఎంశ్రీ చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించారు.ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని సిరిసిల్ల నర్సింగ్ కాలేజీ విద్యార్థులు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు శుభ్రం పరిశుభ్రత, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించడమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ జీవితంలో పాటించాల్సిన ముఖ్యమైన నియమాలను స్పష్టంగా తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, శుభ్రమైన నీరు త్రాగడం, శుభ్రమైన పరిసరాలను కలిగి ఉండడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఆరోగ్యకరమైన ఆహారం, జంక్ ఫుడ్ మధ్య ఉన్న తేడాలను వివరిస్తూ... సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.పిల్లలు రోజు తినాల్సిన ఈ పోషకాహార పదార్థాలు, తినకూడని హానికరమైన ఆహారాల గురించి ఉదాహరణలతో వివరించారు. జ్వరం, దగ్గు, జలుబు, విరోచనాలు వంటి సాధారణ వ్యాధులు ఎలా వస్తాయి, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. బ్యాక్టీరియా, వైరస్‌ల వల్ల వ్యాపించే రోగాలపై అవగాహన కల్పించి, వాటి నివారణలో పరిశుభ్రత ఎంత ముఖ్యమో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు, చార్ట్‌లు, పేపర్ ప్రజెంటేషన్ల ద్వారా విద్యార్థులకు విషయాలను స్పష్టంగా చూపించి వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి ఆసక్తిగా కార్యక్రమాన్ని ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ఇంఛార్జి స్వరూప, చందుర్తి మండల మెడికల్ ఆఫీసర్ వేణుమాధవ్,తదితరులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల వద్దకు బడిబాట

### సర్కారు బడిలో సకల సదుపాయాలు
### ప్రైవేటు వద్దు- ప్రభుత్వ బడి ముద్దు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందంతో మంగళవారం ఉపాధి హామీ కూలీల వద్దకు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, పుర ప్రముఖులతో కలిసి ఉపాధ్యాయులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం జరుగుతున్న సనుగుల అటవీ ప్రాంతమైన మైసమ్మ గుట్ట వద్దకు చేరి అక్కడి ఉపాధి హామీ కూలీలతో ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును అక్కడ పిల్లలను చదివించాల్సిన ఆవశ్యకతను గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ఉపాధ్యాయుల పని పట్ల నిబద్ధత, పాఠశాలలోని విద్యార్థినివిద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ లు, బోధిస్తున్న పద్ధతులు నేర్పిస్తున్న వివిధ రకాల కార్యక్ర



మాలు సామాజిక సాంస్కృతిక అంశాల బోధన, మధ్యాహ్న భోజనం, మంచినీరు అందించే క్రమంలో పాఠశాల లో జరుగుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి ప్రైవేటు వద్దు- మన సర్కార్ బడి ముద్దు. మన పాఠశాలలోనే చిన్నారులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి, కొరెపు శ్రీనివాస్, సర్పంచ్ బొడిగె లావణ్య -అనిల్, ఉప సర్పంచ్ శనిగరం స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కమలాకర్,సాయి కృష్ణ,రాజశేఖర్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నిర్వాహకులకు ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడుతూ....గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని



ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డిఎం నర్సింహారెడ్డి, అదనపు డీఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా నేరుగా సమస్యల పరిష్కారం

### మధ్యవర్తులను నమ్మవద్దు
### ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

ప్రజలకు సేవలు అందించే పేరుతో కొంతమంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు.ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు.ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు.అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలె



క్టర్ లేదా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.అలాగే బుధవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మధ్యవర్తులను నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం



### తోకల శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

బిజెపి పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థాగతంగా అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు రామచంద్ర రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా కలిసికట్టుగా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి పౌరుని విధి



### హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

వాస్తవం : హుస్నాబాద్

ట్రాఫిక్ రూల్స్ పాటించడం పౌరుని విధి అని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఇందులో అలర్ట్ టుడే... ఎలైవ్ టుమారో (ఈరోజు అప్రమత్తంగా ఉంటే... రేపు ప్రాణాలతో ఉంటారు) అనే నినాదం రహదారి భద్రతకు సంబంధించిన ఒక ముఖ్యమైన నినాదం అని పేర్కొన్నారు. ఇది ప్రమాదాలను నివారించడానికి ప్రాణాలను రక్షించుకోవడానికి ట్రాఫిక్ నియమాలను గుర్తు చేస్తుందన్నారు. ఇట్టి నియమాన్ని పాటించి అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇతర జిల్లాల కంటే సిద్దిపేట జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్ లు ఎక్కువ ఉన్నాయన్నారు. తెల్లవారుజామునే పనికి వెళ్లే పేద కూలీలు గాని, పొలం వద్దకు వెళ్లే రైతులు గాని మద్యం సేవించి ఫైన్ కట్టవద్దని విజ్ఞప్తి చేశారు. అతివేగంగా వెళ్లడం గాని, ఇతరులకు వాహనం ఇవ్వడం గానీ ఇవ్వవద్దని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, డివైడర్ క్రాస్ చేయకుండా మధ్యలో నుండే తిప్పుకోవడం వంటి తప్పులు చేయవద్దన్నారు. అలాగే ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని చెప్పారు. అనంతరం వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తో పాటు సిబ్బంది శేఖర్, దుదియా నాయక్, సంపత్ లు ఉన్నారు.

వాస్తవం



# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా జాబ్ మేళా కీలకం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### మెగా జాబ్ మేళా నిర్వహణపై సమీక్ష
### సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**


మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి టాస్క్,ఐజుజు, జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు సమన్వయంతో పని చేసి జాబ్ మేళాలను నిర్వహించాలని సూచించారు.మే 1 నుండి 13 వరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలలో జాబ్ మేళాలను నిర్వహించాలని,మే 14 నుండి 24 వరకు ఇతర ప్రాంతాలలో మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని తెలిపారు.మే 25 లేదా 26 తేదీలలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ లేదా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయాలని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమం నిర్వహణ స్థలం,పాల్గొనే సంస్థల సంఖ్య,కల్పించుచున్న ఉద్యోగ అవకాశాలు,అభ్యర్థుల సౌకర్యాలు వంటి ప్రతి అంశాన్ని సూక్ష్మంగా ప్రణాళిక చేయాలని సూచించారు.టాస్క్, ఇతర శిక్షణ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు సరైన శిక్షణ అందించి,జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు.మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువతను సిద్ధం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు.టాస్క్ ప్రాంతీయ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు నిరంతరం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ,నైపుణ్యాలతో పాటు అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.యువత టాస్క్ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు.అలాగే జిల్లా లోని అన్ని డిగ్రీ,ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు.ప్రస్తుత విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులను కూడా సంప్రదించి, జాబ్ మేళా ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని,అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి,తిరుపతిరావు జిల్లా పరిశ్రమల అధికారి,కీర్తి కాంత్,టాస్క్ సెంటర్ అధికారి కౌసల్య,మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,సంబంధితఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిఐ సాధన కమిటీ రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు విజయవంతం

**వాస్తవం : మంథని**

సోమవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆర్టిఐ (సమాచార హక్కు చట్టం) పై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఆర్టిఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సును జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య ప్రవంతి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్లు శ్రీనివాస్ భూపాల్ తదితర కమిషనర్లు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరై ప్రసంగించారు ఆర్టిఐ కరదీపికను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ప్రతి ఒక్కరికి ఆర్టిఐ చట్టం పై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆర్టిఐ చట్టం ద్వారా ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా పూర్తి సమాచారాన్ని పొందే హక్కు ఉందని ఆయన వివరించారు.సదస్సులో ఆర్టిఐ దరఖాస్తును ఎలా ఇవ్వాలి సమాచారం పొందడంలో ఎదురయ్యే సమస్యలు అధికారులు సమాచారం ఇవ్వనప్పుడు ఎలా కమిషన్ దృష్టికి తీసుకురావాలి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సమాచార హక్కు కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కిరణ్ (తమిళ్ హీరో ),మల్లం వెంకటేశం గౌడ్(జాతీయ ప్రధాన కార్యదర్శి), గోపి నందన్ కట్టెకోల (జాతీయ ఉపాధ్యక్షులు),తోట శ్రీనివాస్ (జాతీయ కార్యదర్శి),వంగలవివేకానంద్ (జాతీయ సహాయ కార్యదర్శి),పాండ్రాల రాజు ( పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి),ఆర్ల సనీల్ (పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు),కల్వల యశ్వంత్ (పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి), మిట్ట సాయికృష్ణ (పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్),బొమ్మర్ల సునీల్ (ప్రధాన కార్యదర్శి మంథని),పులి మధుకర్ (రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు),ఆర్టిఐ సాధన కమిటీ జాతీయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.పాల్గొన్న వారు ఆర్టిఐ చట్టం పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రజలకు మరింత సేవా చేయాలని నిర్ణయించుకున్నారు.




# రాష్ట్రస్థాయి ఉత్తమ గైనకాలజిస్ట్‌గా డాక్టర్ అన్నపూర్ణకు పురస్కారం

### గజ్వేల్ ఆసుపత్రిలో రికార్డు స్థాయి ప్రసవాలు
### నిర్వహించినందుకు పురస్కారం
### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర
### రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారాలలో భాగంగా, గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. డాక్టర్ అన్నపూర్ణ గజ్వేల్ డిస్ట్రిక్ట్ హస్పిటల్ సూపరింటెండెంట్‌గా సేవలు అందిస్తూ, రికార్డు స్థాయిలో అత్యధిక సంఖ్యలో ప్రసవాలు (డెలివరీస్) నిర్వహించినందుకు గాను ఉత్తమ గైనకాలజిస్ట్ గా ఎంపికయ్యారు. అలాగే సిద్దిపేట జిల్లాలో డి.సి.హెచ్.ఎస్ మెడికల్ సూపరింటెండెంట్‌గా ఆమె అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం కేవలం నా ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు, సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. వారందరికీ ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం వల్ల తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేస్తానని, సిద్దిపేట జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వాస్తవం : రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతుల దృష్ట్యా మొక్కజొన్నల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కష్టపడి పండించిన రైతుల మొక్కజొన్నలు దళారుల పాలు కాకుండా ప్రభుత్వంతో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ లు, గ్రామపంచాయతీ సర్పంచ్ గండి నారాయణ, వార్డు సభ్యులు, రాజకీయ పక్ష నాయకులు, కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ఘన సన్మానం

వాస్తవం : వేములవాడ

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు మంగళవారం ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ.... న్యాయవాదులు సమాజానికి న్యాయం అందించే కీలక పాత్రధారులని, వారి సేవలు ప్రజా స్వామ్యాన్ని బలపరచడంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాపాడే న్యాయవాదులు యూత్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని, సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారంలో యూత్ కాంగ్రెస్ ఎప్పుడు ముందుంటుందని, న్యాయవాదుల సహకారంతో మరింత సమర్థవంతంగా సేవలు అందించగలమని తెలిపారు. ఈ సన్మానం ద్వారా న్యాయవాదుల పట్ల గౌరవం వ్యక్తం చేయడమే కాకుండా, భవిష్యత్తులో ప్రజా సేవలో భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కి సునీల్, ముస్లిం మైనా



ర్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ పాషా, సందెల శశి కుమార్, గుడిసె శ్రీనివాస్, బడుగు శశికుమార్, దయ్యాల జాన్,బదుగు ప్రదీప్, గసికంటి అజయ్, రోహిత్, మ్యాదరి జాన్, ప్రణీత్, ప్రేమ్, మల్లేష్, తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, ఏ జి పి లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీఎస్పీ అధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

వాస్తవం : హుస్నాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమం బీఎస్పీ పార్టీ ఆదిలాబాద్ జోన్ 1 స్థాయిలో కరీంనగర్ పట్టణ కేంద్రం లో నిర్వహించటం జరుగుతుందని పార్టీ పార్లమెంటు ఇంఛార్జి బోయిని బాబు ప్రకటించారు.ఈ నెల 14 వ తేదీన జరిగే జయంతి కార్యక్రమం విజయవంతం కోసం నియోజక వర్గం లోని ప్రజలందరూ స్వచ్ఛందంగ తరలి రావాలని కోరారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని కృషి చేసిన అంబేద్కర్ నీ ప్రజలు గుర్తుంచు కావాలని కోరారు... మాజీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ దీజ ల హక్కులని కాలరాస్తూ దీజ లకోసమే పనిచేస్తున్నట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు. బాబాసాహెబ్ జయంతి నీ జరుపుకునే హక్కు బీఎస్పీ కే ఉం



దని.. భారత రత్న రావటానికి బీఎస్పీ పోరాటమే తప్ప కాంగ్రెస్, బీజేపీ ల కృషి ఏమి లేదని అన్నాడు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ అధ్యక్షులు వేల్పుల రాజు, హుస్నాబాద్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి దుండ్ర రాంబాబు, చిగురుమామిడి మండల అధ్యక్షులు ఎనగందుల శ్రావణ్ అక్కన్నపెట్ మండల అధ్యక్షులు రాయికుంట రమేష్ , సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ, పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని ఎర్రగడ్డ (డివిజన్)లోని ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో నూతన భవనం, మెడికల్ విద్యార్థుల వసతిగృహాలను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహాతో కలిసి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ అనిత, వారి సిబ్బందితో కలిసి మంత్రి కి , ఎమ్మెల్యే కి పూల బొకేలు తొ స్వాగతం పలికారు.ఇరువురు కలిసి హాస్పటల్ సిబ్బందితో కలిసి నూతన భవనంలోని భోజనశాల, వసతి గృహంలోని గదులు, ఎమర్జెన్సీ అబ్జర్వేషన్ వార్డులను పరిశీలించారు.మెడికల్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డ్రగ్స్, మద్యానికి బానిసలైన రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అందరూ కలిసి శానిటేషన్,సర్వీస్ కేర్ పేషెంట్ కేర్‌కు సంబంధించిన అంశాలు, అలాగే తమ జీతాల పెంపు గురించి స్థానిక ఎమ్మెల్యే కి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అం



దించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ యాదవ్ మాట్లాడుతూ నూతన సౌకర్యాలు రోగులకు, మెడికల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో డి ఆర్ వో వెంకటాచారి. డాక్టర్ క్రిస్టియనో,డి ఎం వో నరేందర్. ఐ.ఎ రవీంద్ర్ నాయక్, ఐ ఎం హెచ్ మెడికల్ విద్యార్థులు., విక్రమ్, చంద్రకాంత్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్‌ల నియామకానికి శుభాకాంక్షలు

వాస్తవం : మందమర్రి

మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా డిసిసి వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ కర్ణసాగర్ రావు గారిని, మందమర్రి మున్సిపాలిటీ ఇంచార్జ్‌గా డిసిసి సెక్రటరీ గోపతి బానేష్ గారిని నూతనంగా నియమించిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు వారిని శాలువాలతో సన్మానించి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జనరల్ సెక్రెటరీ సొతుకు సుదర్శన్, మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, మైనారిటీ నాయకులు జమీల్, సీనియర్ నాయకు



లు ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు, రాచర్ల గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్ కుమార్, యువజన నాయకులు రాయబారపు కిరణ్,మూడారపు శేఖర్ పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి మూల్యాంకన కేంద్రం ఎదుట ఉపాధ్యాయ ఐక్యవేదిక మెరుపు ధర్నా



## ఎస్ ఎస్ సి క్యాంపు అధికారికి వినతి

వాస్తవం : సిరిసిల్ల

ఎస్ఎస్ సి స్పాట్ మూల్యాంకన భత్యాలు, ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టీటీ జేఏసీ, యుఎస్ పిసి, జాక్టో ఉపాధ్యాయ సంఘాలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రం ఎదుట మంగళవారం మెరుపు ధర్నాకు దిగారు.ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక తరపున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ సి స్పాట్ సెంటర్ (నిర్మల పాఠశాల నాంపల్లి) లో నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని సంఘాల ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ...2025 మార్చి లో నిర్వహించిన ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని,అక్టోబర్ 2024 లో నిర్వహించిన కుల గణన రెమ్యూనరేషన్ చెల్లించాలని, 7 సం రాలు నుండి ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యూనరేషన్ పెంచలేదని, ఇంటర్ ఈ 7 సంవత్సరాలకు 2 సార్లు పెంచడం జరిగిందని కనీసం 50 శాతం రెట్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లింపులు జరపాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు ఎడ్ల కిషన్, బోయనగారి నారాయణ,గుండమనేని మహేందర్ రావు,జంగిటి రాజు,అవురం సుధాకర్ రెడ్డి, వంగ తిరుపతి, విక్రుతి అంజయ్య, రేవోజు సదానందం, మొగిలి లక్ష్మణ్, మండల,జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరెంటు సమస్యల పరిష్కారమే మా బాధ్యత




## ఎలక్ట్రికల్ ఏఈ పృథ్వీరాజ్ గౌడ్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను అధికారులు వినిపించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఏఈ పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బిక్షపతి ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.